క్లుప్తంగా

క్రిమినల్ కేసు నమోదు చేయాలి



కామారెడ్డి అర్బన్: తప్పుడు ఫిర్యాదుపై ఎలాంటి విచారణ లేకుండా జిల్లాలో ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న దాదాపు 300 మంది ఓట్లు తొలగించడం, కలెక్టర్‌కు విన్నవించినా స్పందించక పోవడం విచారకరమని తెలంగాణ లెక్చరర్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎస్.బాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తొలగించిన వారికి మళ్లీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి ఓటేసే అవకాశం కల్పించాలని బాలు డిమాండ్ చేశారు. తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మీర్జా బేగ్



పిట్లం(జుక్కల్): మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మీర్జా ఆవేజ్ బేగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పిట్లం వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం లారీ ఓనర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిర్జా ఆవేజ్ బేగ్, కార్యదర్శిగా అబ్దుల్ ఇమ్రోజ్, ఉపాధ్యక్షుడిగా బుగుడాల నవీన్, కోశాధికారిగా ఆసిఫ్ బేగ్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మఠంలో రక్తదాన శిబిరం

బిచ్కుంద(జుక్కల్): మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బండాయప్ప మఠంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పీఠాధిపతి సోమలింగ శివాచార్య, శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా స్వామి మాట్లాడుతూ.. అన్నిటికన్నా గొప్పదానం రక్తదానం.. మీరు ఇచ్చిన రక్తం ఒక ప్రాణాన్ని కాపాడుతుందన్నారు. మంచి సేవా కార్యక్రమాలకు యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 26 మంది యువకులు రక్తదానం చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



కామారెడ్డి క్రైం: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో నివాసం ఉండే కుడిక్యాల బాల్‌చంద్రం(56) ఇటీవల తన కుమార్తె పెళ్లి మండపంలోనే గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ గురువారం పరామర్శించారు. బాల్ చంద్రం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబాన్ని ఓదార్చారు. నేతలు గెరిగెంటి లక్ష్మీనారాయణ, కుంబాల రవియాదవ్, చెలిమెల భానుప్రసాద్, మల్లేష్ యాదవ్, రాజు, చిందం మల్లేష్ తదితరులు ఉన్నారు.

అన్ని విధాలుగా ఆదుకుంటాం



నిజాంసాగర్(జుక్కల్): కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అధైర్య పడవద్దని, పార్టీ పరంగా ఆదుకుంటానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. గురువారం మహమ్మద్ నగర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణాగౌడ్‌ను ఎమ్మెల్యే పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన కృష్ణాగౌడ్‌తో ఎమ్మెల్యే మాట్లాడి కొండంత ధైర్యం నింపాడు. ఆస్పత్రిలో చికిత్స ఖర్చులను సీఎం సహాయ నిధి ద్వారా ఇప్పిస్తామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్‌కుమార్, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, మల్లికార్జున్, నాయకులు రమేష్‌యాదవ్, గుర్రపు శ్రీనివాస్ పటేల్, లోక్యానాయక్, సవాయిసింగ్, తదితరులున్నారు.

నేటి నుంచి రమా సత్యనారాయణ స్వామి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని సిరిసిల్లరోడ్డు గాంధీనగర్‌లో శుక్ర, శని, ఆదివారాల్లో శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి పరివాహన దేవతా మూర్తుల ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ, గాంధీనగర్ సంఘం ప్రతినిధులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.



రామారెడ్డిలో ఓటేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు



ఓటు వేసిన కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ దంపతులు, కుటుంబ సభ్యులు



లింగంపేటలో.. మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



బిచ్కుందలో.. మాజీ ఎమ్మెల్యే అరుణతార



దోమకొండలో ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపుతున్న పట్టభద్రులు



జిల్లా గ్రంథాలయ సంస్థలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద..



కామారెడ్డి అర్బన్: ఓటు వేసిన టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, ఇతర ఉద్యోగులు



బీబీపేటలో..



రాజంపేటలో..



రాజంపేట పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి

ఉదయం 8 గంటలకే బారులు..



పోలీసులకు సూచనలిస్తున్న ఏఎస్పీ చైతన్యారెడ్డి

జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటు వేసేందుకు ఉదయం 8 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. స్థానిక ఉన్నతాధికారులు ఓటింగ్ సరళిని దగ్గరుండి పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యంతో పాటు వైద్య సహాయం ఏర్పాటు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



మాచారెడ్డి పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు



గోపాల్‌పేటలో పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్‌బాక్స్‌లను తరలిస్తున్న అధికారులు



గోపాల్‌పేట్ పోలింగ్‌కేంద్రం వద్ద బందోబస్తును పర్యవేక్షిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు



భిక్కనూరులో.. / ఎల్లారెడ్డిలో..



తాడ్వాయిలో..



సదాశివనగర్: బందోబస్తులో పోలీసులు



లింగంపేటలో..



నస్రుల్లాబాద్‌లో..



సదాశివనగర్‌లో..



మహమ్మద్‌నగర్‌లో బందోబస్తును పర్యవేక్షిస్తున్న బాన్సువాడ రూరల్ సీఐ రాజేశ్



గోపాల్‌పేటలో.. / బిచ్కుందలో..



గాంధారి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు / గాంధారిలో..



బిచ్కుందలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సురేశ్, సీఐ నరేశ్



బాన్సువాడలో.. / దోమకొండ పోలింగ్ కేంద్రం వద్ద ఏఎస్పీ చైతన్యారెడ్డితో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



తాడ్వాయిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు / ఎల్లారెడ్డిలో ఓటేసిన దంపతులు



నస్రుల్లాబాద్‌లో.. తహసీల్దార్ ప్రవీణ్



ఎల్లారెడ్డి పట్టణంలో బారులు తీరిన ఓటర్లు



జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బారులు తీరిన ఓటర్లు



ఓటు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్లు / ఓటు వినియోగించుకున్న మాజీ కౌన్సిలర్ జ్ఞానేశ్వరి దంపతులు





మహమ్మద్‌నగర్‌లో పోలింగ్ శాతం తెలుసుకుంటున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి



ఓటు వేసిన దంపతులు / మొదటిసారి ఓటు వేసిన యువతి సౌందర్య



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంపత్‌గౌడ్ దంపతులు

బస్సుల్లో ఫుల్.. ఆటోల్లో నిల్



తాడ్వాయి మండల కేంద్రంలో బస్సు ఎక్కుతున్న మహిళలు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులను ప్రవేశ పెట్టడంతో మహిళలు బస్సులలో ఎక్కడంతో ప్యాసింజర్ ఆటోలు ఖాళీగా ఉంటున్నాయి. గంటల తరబడి ప్యాసింజర్ల కోసం బస్టాండ్ సమీపంలో ఆటోలను ఉంచినా ఆర్టీసీ బస్సుల్లోనే ఎక్కుతున్నారు. తాడ్వాయి మండంలోని వివిధగ్రామాలకు చెందిన 300 ప్యాసింజర్ ఆటోలు నడుస్తున్నాయి. బుధ, గురువారాలలో పండుగలు, జాతరలు, శుభ కార్యక్రమాలు ఉండటంతో ఏ బస్సులో చూసినా మహిళలు కిక్కిరిసి పోయారు. ఇలాగే కొనసాగితే తమ కుటుంబాలు రోడ్డున పడే అవకాశముందని ఆటో డ్రైవర్లు, యజమానులు అంటున్నారు. ప్రభుత్వం తమ సమస్యలను తీర్చాలని కోరుతున్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారు



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాడ్వాయి/రామారెడ్డి(ఎల్లారెడ్డి): పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు గెలవబోతున్నారని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ధీమా వ్యక్తం చేశారు. ఆయన గురువారం తాడ్వాయి, రామారెడ్డిలో ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కు అమూల్యమైందని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. కాంగ్రెస్‌తోనే ఉపాధ్యాయులు, నిరుద్యోగులకు తగిన న్యాయం జరుగుతుందన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ఉపాధ్యాయులు, పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు షౌకత్‌అలీ, మహేందర్‌రెడ్డి, అఖిల్ రావు, జలంధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.